# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శుక్రవారం 09 మే2025

DIGITAL EDITION





# ఉగ్రవాదులను ఏరివేయండి.

ప్రజా గొంతుక డెస్క్ భారత సైన్యం నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్"కు సంఘీభావంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించబడింది. ఈ సంఘీభావ ర్యాలీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హాజరయ్యారు.సెక్రటేరియట్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో సీఎం తన భుజాన జాతీయ జెండా వేసుకొని పాల్గొనడం విశేషం. ర్యాలీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని అక్కడి నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. టెర్రరిస్టుల దాడిలో అమరులైన సైనికులకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు నివాళులు అర్పించారు. అనంతరం ఒక నిమిషం పాటు మౌనం పాటించారు.

# తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు

ప్రజా గొంతుక డెస్క్ పెట్రోల్, డీజిల్ ధరలు త్వరలోనే భారీగా పడిపోయే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడమే దీనికి కారణం.పెట్రోల్, డీజిల్ ధరలు త్వరలోనే భారీగా పడిపోయే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడమే దీనికి కారణం.పెట్రోల్, డీజిల్ ధరలు త్వరలోనే భారీగా పడిపోయే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడమే దీనికి కారణం.రేటింగ్ ఏజెన్సీ ఇక్రా నివేదిక నిజమైతే.. రాబోయే రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలలో పెద్ద తగ్గింపు ఉండవచ్చు.



# ఆధార్ కార్డు లేకున్నా బస్సులోఉచితప్రయాణం

ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలు ఉచితంగా ప్రయాణించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ గుర్తింపు కార్డులను కండక్టర్‌కు చూపించవచ్చని ఆయన తెలిపారు.గుర్తింపు కార్డులలో ఆధార్ కార్డ్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులు కూడా చెల్లుబాటు అవుతాయని ఆయన స్పష్టం చేశారు.గతంలో.. తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడానికి ఆధార్ కార్డును మాత్రమే గుర్తింపు పత్రంగా అడిగేవారు. అయితే, ఇప్పుడు ఓటర్ ఐడి కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఇతర ఒరిజినల్ ప్రభుత్వ గుర్తింపు పత్రాలను కూడా అనుమతించడంతో, ఆధార్ కార్డు అందుబాటులో లేని మహిళలకు ఇది నిజంగా ఎంతో ఉపశమనం కలిగిస్తుంది.





# ఫాంహౌస్‌లో పడుకొని ప్రేలాపనలా?..

ప్రజా గొంతుక డెస్క్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో ఉద్యోగుల కోసం బీఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలన్నారు. ఫామ్‌హౌసలో పడుకున్న వారు ఇప్పుడు ప్రేలాపనలు చేస్తున్నారని విమర్శించారు.ఆరోగ్యశ్రీకి గత పాలకులు ఏడాదికి రూ.54.12కోట్లు ఖర్చుచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే రూ.306కోట్లు ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఎనిమిది మెడికల్ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రూ.450కోట్లతో 90 ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. ఖమ్మానికి మణిహారంలా ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటవుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే లక్ష్యంతో పనిచేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ అనేక ఆర్థిక ఇబ్బందు లున్నా తమ ప్రభుత్వం మెడికల్, నర్సింగ్ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మిస్తున్నందున ఇక్కడ నర్సింగ్ కళాశాల మం జూరు చేయాలని కోరారు.




# రెండు ముక్కలైన టాటా మోటార్స్

ప్రజా గొంతుక డెస్క్ వాణిజ్య సంస్థ అయిన టాటా మోటార్స్ రెండు కంపెనీలుగా విడిపోతుంది. దీనికి షేర్లు హోల్డర్లు కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. టాటా రెండు కంపెనీలుగా విడిపోవడంతో స్టాక్ మార్కెట్‌లో షేర్లు కూడా లాభాల్లో ట్రేడవుతున్నాయి.దీంతో ముదుపరులు కూడా షేర్లు కొనడానికి ఆసక్తి చూపుతున్నారు. టాటా మోటార్స్ నుంచి వాణిజ్య వాహనాలు వ్యాపారాన్ని ఒక ప్రత్యేక కంపెనీగా మార్చాలనే ప్రతిపాదన వచ్చింది. దీనికి ఎక్కువ శాతం మంది వాటాదారులు అనుకూలంగా ఓటు వేసినట్లు కంపెనీ తెలిపింది.

# యుద్ధం పరిష్కారం కాదు..

ప్రజా గొంతుక డెస్క్ రెండు దేశాలు ద్వైపాక్షిక చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని, యుద్ధం ఏ సమస్యకూ పరిష్కారం కాదని అందులో పేర్కొన్నారు. అణ్వాయుధాలు ఉన్న భారతదేశం, పాకిస్థాన్ ఎప్పటికీ యుద్ధం చేయలేవన్నారు. ఉగ్రవాదం, పౌరుల హత్యలను వ్యతిరేకించారు. ఇస్లామిక్ బోధనలు, అంతర్జాతీయ సూత్రాలు, మానవ విలువలలో ఉగ్రవాదానికి చోటు లేదన్నారు.


# హైదరాబాద్ కు ఆ పరిస్థితి రానివ్వను

ప్రజా గొంతుక డెస్క్ హైడ్రాఅంటే ఇళ్లు కూల్చేది అన్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని.. హైడ్రా అంటే ప్రజల ఆస్తులు రక్షించేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా తొలి పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు.దేశ రాజధాని దిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాలు ఇప్పుడు కాలుష్యం కోరల్లో చిక్కుకున్నాయి. ప్రజలు అక్కడ జీవించే పరిస్థితి లేదు. దేశంలోని అనేక మెట్రో నగరాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అయితే హైదరాబాద్ కు అలాంటి పరిస్థితి రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. హైడ్రా అంటే ఇళ్లు కూల్చేది అన్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేశారు. హైడ్రా అంటే ప్రజల ఆస్తులు రక్షించేది.. ఇది ప్రజలు గుర్తించాలి. చిన్న వర్షం పడితే హైదరాబాద్ నగరం మొత్తం అల్లకల్లోలం అవుతుంది. ఇంటి నుంచి కాలు బయటపెట్టే పరిస్థితి లేదు. కాలనీలన్నీ చెరువులను తలపిస్తాయి. భవిష్యత్ లో అలాంటి పరిస్థితి ఏర్పడొద్దనే ఉద్దేశంతో హైడ్రాను ఏర్పాటు చేశాం' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.దేశ రాజధాని దిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాలు ఇప్పుడు కాలుష్యం కోరల్లో చిక్కుకున్నాయి. ప్రజలు అక్కడ జీవించే పరిస్థితి లేదు. దేశంలోని అనేక మెట్రో నగరాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అయితే హైదరాబాద్ కు అలాంటి పరిస్థితి రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. హైడ్రా అంటే ఇళ్లు కూల్చేది అన్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేశారు. హైడ్రా అంటే ప్రజల ఆస్తులు రక్షించేది.. ఇది ప్రజలు గుర్తించాలి. చిన్న వర్షం పడితే హైదరాబాద్ నగరం మొత్తం అల్లకల్లోలం అవుతుంది. ఇంటి నుంచి కాలు బయటపెట్టే పరిస్థితి లేదు. కాలనీలన్నీ చెరువులను తలపిస్తాయి. భవిష్యత్ లో అలాంటి పరిస్థితి ఏర్పడొద్దనే ఉద్దేశంతో హైడ్రాను ఏర్పాటు చేశాం' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాశంగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



మండలంలోని జూనుతుల గ్రామానికి చెందిన కంచర్ల జయేంద్ర రెడ్డి– మాధవిల కుమారుడు కృష్ణ కాంత్ రెడ్డి –వీణ కళ్యాణం హైదరాబాదులో గురువారం జరిగినది నూతన వధూవరులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశంగోపాల్ రెడ్డి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కంచర్ల యాదగిరిరెడ్డి విజయేందర్ రెడ్డి పాశం వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సోనియా గాంధీ ఆలయం వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు..

ప్రజా గొంతుక/మల్యాల



మల్యాలమండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సోనియమ్మ గుడి ముందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు . ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకు కట్ చేశారు . అనంతరం మిఠాయిలు పంచారు . ఈ కార్యక్రమంలో దొంగ ఆనందరెడ్డి , బత్తిని శ్రీనివాస్ గౌడ్ శనిగరపు తిరుపతి , నేరెళ్ల సతీష్ రెడ్డి , నల్ల మహిపాల్ , వీరబత్తిని ప్రతాప్ , లక్ష్మారెడ్డి సంత ప్రకాష్ రెడ్డి, లక్ష్మణ చారి , ఇమామ్, మ్యాక లక్ష్మణ్ , జాఫర్ , హరినాథ్ , కొండబత్తిని అనిల్ , కోరేపు వెంకటేష్ , కటకం వినయ్ , దూడం రామాంజనేయులు , నరసింహారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు లో పొన్నం ప్రభాకర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక/మల్యాల



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామికి మల్యాల మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . తమ అభిమాన నాయకుడు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు మంద నాంపల్లిగౌడ్ , సురేష్ , ధరూర్ మాజీ సర్పంచ్ శీలం మల్లేశం,దారం రాజు,రఘు,తదితరులు పాల్గొన్నారు .

# నూతన వధూవరులను ఆశీర్వధించిన చండూరు మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ సన్ షైన్ అధినేత కోడి వెంకన్న .

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



చండూరు మున్సిపాలిటీ చెందిన వాస్తవ్యులు తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరందాసు రామలింగస్వామి – రాజేశ్వరి కుమార్తె చి,,లక్ష్మీ ప్రసన్న– శివరామ్ గారి వివాహ వేడుక చండూరు భారతి చంద్ర ఫంక్షన్ హాల్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చండూరు మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ సన్ షైన్ అధి నేతకోడి వెంకన్న . ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ మునుగోడు నియోజకవర్గ జాగృతి అధ్యక్షులు %ాఖ% లతీఫ్ పాషా , 6వ వార్డు అధ్యక్షులు పున్న సైదులు, 4వ వార్డు అధ్యక్షులు ఇరిగి రామకృష్ణ, నకరికంటి భాస్కర్ కొండోజు వంశీ చారి వంశీ చారి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలి

ప్రజా గొంతుక/మల్యాల



కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత 15 సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర సంబంధిత పోస్టర్లను బిజెపి మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్థానిక మార్కండేయ గుడి ఆవరణలో ఆవిష్కరించారు. ఈ యాత్రలో హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, బొట్ల ప్రసాద్, యాగంటి లక్ష్మీనారాయణ, కిల్లేటి రమేష్, నులుగొండ సురేష్, పిల్లి రాజశేఖర్, సామ మైపాల్, కోను శ్రీనివాస్, మల్లేశం యాదవ్, గంగాధర్, నీలం రవి, సంతోష్, గుండేటి గంగారం, హరీష్, హర్షవర్ధన్, ఆనందం, శ్రీధర్ గౌడ్, అడ్వకేట్ నరసయ్య, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లొ అన్నదానం


ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో కీర్తిశేషులు గుండెపాగా జి ఎస్ బెంజిమెన్ జ్ఞాపకార్థ సందర్భంగా వారి కుమారుడు డాక్టర్ ఆనంద్ బాబు కుమార్తె శ్రీమతి రామిరెడ్డి విజయలక్ష్మి సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి మహోన్నతమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు బెంజిమెన్ పవిత్ర ఆత్మకు శాంతిని ప్రార్థించారు. మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.

# పలు శుభకార్యాలకు హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర మండలం మర్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపర్తి వెంకటేశ్వర్లు మరియమ్మ దంపతుల కుమార్తె శ్రీలేఖ వరప్రసాద్ ల వివాహ నిశ్చయ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్తదనంతరం దేశినేని పాలెం కు చెందిన మందలపు నరసింహారావు శ్రీమతి దంపతుల కుమారుడు విజయ్ కుమార్ భార్గవి ల వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగినదిఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మంద సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవులకిరణ్ అవుల మురళి మర్లపాడు గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు కూరపాటి కృష్ణ వేల్పుల ప్రసాద్ కొంగల వీరాస్వామి కొండూరు నాగేశ్వరావు తాటిపర్తి శ్రీనివాస్ వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధు అమ్మ నాన్న వర్ధంతి రోజు ఒక నిరుపేద కుటుంబం సహాయం కోరగా పుస్తె మెట్టెలు అందించారు

ప్రజా గొంతుక న్యూస్ మే 08



కులం లేదు మతం లేదు ఏ పార్టీలైన సరే పార్టీలతో మనకు సంబంధం లేదు సంపంద వర్గాల ప్రజలు అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అని గొప్పగా ఆలోచించే గొప్ప మనసు ఉన్న నాయకుడు ఏ ఇంటికి కష్టం వచ్చినా నా ఇంట్లో కష్టం వచ్చింది అనే గొప్ప ఆలోచనతో ఎన్నో సేవలు అందిస్తున్నటువంటి మా ప్రియతమా నాయకుడు నీలం మధు అన్న అమ్మానాన్న గార్ల వర్ధంతి రోజున సమాధి దగ్గర దుఖాన్ని దిగమింగుతూ కష్టంలో ఉన్నవారు ఇంటికొచ్చి తను నాకు ఇది కావాలి అని అడగగానే గుండె నిండా బాధ ఉన్నా బాధని గుండెలో దాచుకుని నేను ఉన్నాను అని గొప్ప ధైర్యం చెప్పి ఒక పేదింట్లో వివాహానికి పుస్తె మెట్టెలు అందించిన మంచి మనసున్న మహారాజు మన అందరి ఆత్మీయ బంధవుడు మాన నీలం మధు ముదిరాజ్ ఇంత గొప్ప ఆలోచన ఇంత గొప్ప ధైర్యం ఇంత గొప్ప తీపి గుణం ఎవరికైనా ఉన్నదా ఒక్కసారి ఆలోచించండి సంపంద వర్గాలకు తోడుగా నిలబడే ఒక అన్న ఒక తండ్రి ఒక తమ్ముడు ఒక మామయ్య ఎన్నో పేర్లతో పిలిచినా పలికే దైవ సమానుడు అయినటువంటి మన అందరికీ కనిపించే దేవుడయ్యా ఈ మహారాజు



# సీఎం సహాయ నిధి పేదలకు వరం

మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని వివిధ గ్రామల, తండలలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్,(సీఎం రిలీఫ్ ఫండ్) లాల్ సింగ్ తండా పి. చందర్ నాయక్ 34000,జితుల తండా నిల్యానాయక్ 7500,ఎర్ర గోవిందా సునీత జయరాం 51000, గ్రామాలలో లబ్ధిదారులకు చెక్కులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్,డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు గోపాల్ నాయక్,విష్ణు నాయక్,లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యోగ గురువు వ్యాపారవేత్తలకు భద్రాచలతలంబ్రాలను అందజేత

ప్రజా గొంతుక సిద్దిపేట





భద్రాచల రామయ్య ముత్యాల తలంబ్రాలు, స్వామి వారి శేష వస్త్రాలను గురువారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ప్రముఖ యోగా గురువు నాగేష్ జీ ,వ్యాపారవేత్త ఎడమ అంజయ్య లకు సిద్దిపేటలో శాలువా కప్పి ఆశీర్వాచనాలు అందించారు. మేము భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మా చేతులతో ఓలిచిన గోటి తలంబ్రాలు రామకోటి రామరాజు భద్రాచల కళ్యాణంలో అందజేసి తిరిగి భద్రాచల కళ్యాణ అనంతరం రామయ్య తలంబ్రాలు మా ఇంటికి తీసుకు రావడం సంతోషంగా ఉందని భక్తులు తమ ఆనందాన్ని తెలిపారు. భద్రాచల తలంబ్రాలు కొన్నైనా మన ఇంటిలో ఉంటే శ్రీరామరక్ష అన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం...

చిన్నప్పటి గాలి వీచిన పెద్ద ప్రమాదమే...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 8 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నీలహళ్లిలో పాతపాలెం నెట్టెంపాడు గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గంలో ఓ విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఒక పక్కకు ఒరిగి ఉండటంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ స్తంభం వద్ద కొత్తది ఏర్పాటు చేయాలని అన్నారు. కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలతో నిత్యం ప్రమాదం అంచున జీవిస్తున్నామని స్తంభం పక్కల నివాసమున్న ఇళ్ల ప్రజలు తెలిపారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.సొసైటీ చైర్మన్ కనక%శీ% మొగులయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్:

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ కనక%శీ% మొగులయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో కుసుమ సముద్రం గ్రామంలో రైతులు పండించిన ధాన్యం అమ్ముకోవడానికి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం క్వింటాలుకు 2,320(ఎ) గ్రేడు 2,300(బి) గ్రేడుతో పాటు 500 బోనస్ ప్రభుత్వం రైతులకు ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# తాసిల్దార్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండల తాసిల్దార్ రాంబాబు మరియు వారి సిబ్బంది చేతుల మీదుగా ఆఫీసులో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారం తో మంజూరైన 42 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఆత్మ కమిటీ డైరెక్టర్ దార బాలరాజు కర్నాటి రామారావు ఖమ్మంపాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మువ్వా వెంకయ్య బాబు బీసీ సెల్ అధ్యక్షులు బుచ్చి రామయ్య తలుపుల వెంకటేశ్వర్లు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# అయ్యప్ప స్వామి దర్శనం చేసుకున్న.

-జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,
-మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 8 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేంద్రంలోని పాత హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామివారి దర్శనం చేసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్.. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ తదితరులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందజేత

-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన చౌదరి కృష్ణవేణి కి రూ.49,00/-, వెలుగలా పుష్పమ్మ కు రూ.60,000/-, ఈరప్ప పంచల్ రూ.60,000/-, పల్లపు రేణుక రూ.60,000/- ,60,000/- ల చెక్కులు పంపిణి చేశారు..అనంతరం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని పలు ఆహ్వానాలు వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...సిఎం సహాయానిధి పేద, మధ్యతరగతి ప్రజలకు కొండంత అండగా మారిందాన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు.పేద,మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రలో మెరుగైన వైద్యం నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ ఓ సీ ను అందజేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న గోంగళ్ల రంజిత్ కుమార్...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 8 (ప్రజా గొంతుక ):



గద్వాల నియోజకవర్గంగద్వాల పట్టణంలోని అనంత గార్డెన్ లో బీ.ఆర్.స్ రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి మేనకోడలు అశ్విత రెడ్డి వివాహానికి మరియు కె.ఎస్ ఈవెంట్ హాల్లో లత్తిపురం కందూరి సర్వేశ్ రెడ్డి కూతురు వినిత రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వదు వరులకు శుభాకాంక్షలు తెలియజేసిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ వీరితో పాటు కన్వీనర్ బుచ్చి బాబు నాయకులులవన్న,శ్రీనివాస్యాదవ్,విష్ణు,ప్రేమ్రాజ్,మునెప్ప,రాజు,గోపాల్,కార్తీక్,భూపతి,భంగి పరుష,యేసు,నాగేష్,దొడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 8 (ప్రజా గొంతుక ):



లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/- లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000/- లు, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడు తుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849081489: 732634404: ఫోన్ చేయగలరు.



# వివాహోవేడుకలకుహాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించిన..

-మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,
గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 8 (ప్రజా గొంతుక):



గద్వాల పట్టణంలోని అనంత గార్డెన్స్ లో జరిగిన సంఘాల జైపాల్ రెడ్డి మేన కోడలు అశ్విత రెడ్డి వెడ్స్ గురుతేజ్ రెడ్డి ల వివాహానికి హాజరై,నూతన వధూవ రులను అక్షింతలు వేసి,ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.వీరితో పాటు,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,నాగర్ దొడ్డి వెంకట రాములు, వెంకటేశ్వర రెడ్డి, విజయ్ కుమార్,చక్రధర్ రావు,కురవ పల్ల య్య,బీచుపల్లి,తిరుమల్,మరియు తదితరులు ఉన్నారు.

# సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని...

-జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 8 (ప్రజా గొంతుక ):

గురువారం ఐడీఓసీ ఆవరణంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు సర్ జీన్ హెన్రీ డ్యూ నాంట్ జయం తి సందర్భంగా అయన చిత్ర పటా నికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మే 8న అంత ర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ స్థాప కుడు హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. మానవతా సేవలకు అతను చేసిన అపూర్వ కృషికి గుర్తుగా, మొట్టమొదటి నోబెల్ శాంతి బహుమతి ఆయనకు లభించిందని పేర్కొన్నారు.రెడ్ క్రాస్ సంస్థ విశ్వవ్యాప్త మానవతా ఉద్య మానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.విపత్తుల సమయంలో సహాయ సహకారాలు రక్తదానం, ఆరోగ్య సంరక్షణ, విపత్తు సంసిద్ధత తదితర రంగాల్లో ఈ సంస్థ చేపడు తున్న సేవలు ప్రాతినిధ్యం గొప్పవని కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా బాగా సేవలందించే విధంగా కార్యక్ర మాలు చేపట్టాలని సభ్యులకు సూచిం చారు.హెన్రీ డ్యూనాంట్ గారి మానవతా సేవలను అనుస రించి, బాధితులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జి రమేష్,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అయ్యప్ప రెడ్డి,వరద రవి కుమార్, అక్బర్ భాషా, కలెక్టరే ట్సిబ్బంది,తదితరులుపాల్గొన్నారు.



# గద్వాల పాస్టర్స్ అసోసియేషన్

నూతన కార్యవర్గ కమిటీ...

ఈ కార్యవర్గాన్ని మనసు పూర్తిగా అందరూ ఎన్నుకోవడం జరిగింది. వివిధ ఓదాల్లో ఉన్న పాస్టర్లు.ప్రెసిడెంట్ బిషప్ ఎం వసంత్ కుమార్ . వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎం ప్రకాశం . జనరల్ సెక్రెటరీ బి.ఆర్ బెనహర్ రాస్. జాయింట్ సెక్రెటరీ ఎన్ విశాల్ .కోశాధికారి ఎం నతానియల్ అలియాస్ నర్సప్ప . ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎం యోహాను ఏ ప్రసాదరావు వీరిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 8 (ప్రజా గొంతుక ):



# చేవెళ్ల ఒక ఫంక్షన్ హాల్ లోఫోటోగ్రాఫర్ పై దాడిని ఖండించిన

–ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్ శేఖర్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 8 (ప్రజా గొంతుక ):



రంగారెడ్డి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలో సి హెచ్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఓ పెళ్లిలో ఫోటోగ్రాఫర్ ఫోటోలు తీస్తుండగా స్టేజి పైన నిలుచున్నవారు తమ ఫోన్ లో తమ ఫోటోలు తీయలేదని ముగ్గురు వ్యక్తులు ఫోటోగ్రాఫర్ పై మద్యం సేవించి చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని జల్లగూడెం గ్రామానికి చెందిన పదిమంది యువకులు ఫోటోగ్రాఫర్లను రాజు, మధు, శ్రీకాంత్ పై విచక్షణ రహితంగా దాడి చేశారు. తీవ్ర రక్తస్రావం కావడం వల్ల దగ్గరలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకెళ్లి చికిత్స చేయించడం జరిగింది చికిత్స చేయించడం జరిగింది.ఇలాంటివి చాలా చోట్ల జరుగుతున్నాయి చాలామంది ఫోటోగ్రాఫర్లు ఈ వృత్తిపై ఆధారపడుతూ జీవనం సాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కానీ జిల్లాలలో కానీ ఎక్కడైనా ఇటువంటివి జరిగినచో మా అసోసియేషన్ తరఫునుంచి తీవ్ర పరిమాణాలు ఉంటాయి అన్నారు.అలాగే చేవెళ్లలో ఫోటోగ్రాఫర్లపై జరిగిన దాడికి సంబంధించిన పదిమంది యువకులకు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఎస్పీ గారిని కోరడం జరిగింది.

# 25 మంది విద్యార్థులకు గాను 24 మంది విద్యార్థులు గురుకుల సీట్లు సంపాదించిన.

## శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్ మల్దకల్, ప్రిన్సిపల్ శ్వేతా రాణి డైరెక్టర్ రాజశేఖర్ లకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసలు,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే8 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్ 25 మందికి విద్యార్థులకు గాను 24 మంది విద్యార్థులు సీట్లు సంపా దించిన శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్ విద్యార్థులు మరియు వాళ్ళ తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.




# ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేసుకునేలా చర్యలుచేపట్టాలని.

## జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులకు ఆదేశించారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 8( ప్రజా గొంతుక):

గురువారం గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనుల నుపరిశీ లించారు. గ్రామంలో ఇండ్ల నిర్మా ణం పనులు ఎలా జరుగుతు న్నాయని లబ్ధిదారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణా%ఎ%లను వేగవంతం చేయా లనిఅధికారులనుఆదేశించారు. నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహిం చాల్సిందిగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. తదనంతరం ఆరగిద్ద గ్రామంలో అమలవుతున్న ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను పరిశీలించారు.నిర్మాణంలో ఉన్న చెక్ డ్యామ్ ను,నాణ్యత ప్రమాణాలు,పనుల పురోగతిని సమీక్షించారు.పనులు వేగంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ%శీ%లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు.



# పాకిస్తాన్‌కి ఇండియన్ ఆర్మీ సరైన గుణపాఠం చెప్పింది

## కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- జమ్మూకశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులు చేశారు. ఈ దాడిలో 26 మంది అన్యాయంగా చనిపోయారు. ఈ ఘటనను ప్రపంచవ్యాప్తంగా ఖండించారు.పాకిస్తాన్ చర్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలోనే పాకిస్తాన్‌కు ధీటైన సమాధానం చెబుతామని ప్రధానమంత్రి నరేంద్‌మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.చెప్పినట్లుగానే పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి చేసిందని ఆయన అన్నారు. భారత సైన్యం సమర్ధవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని ఆయన అన్నారు. భారత్ సైన్యానికి కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారతసైన్యంపై ప్రశంసలు కురింపించారు.






# దేశవ్యాప్త సమ్మె మే 20నీ జయప్రదం చెయ్యండి

## సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

ప్రజా గొంతుక కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతాలో మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చెయ్యాలని వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడాతు దేశంలోనీ అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల కు నష్టం చేసే 4లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని,రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను అమలు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం నీ డిమండ్ చేసారు. కార్మికులకు కనీస వేతనం దేశం లో అందరికీ సమాన పని కీ సమాన వేతనం గా 26000రు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం యాజమాన్యం లకు కొమ్ము కాస్తూ వారి ప్రయోనాల కోసం కార్మికులను బానిసలుగా చెయ్యడం కేంద్ర ప్రభుత్వం వక్రా బుద్ధి స్పష్టంగా అర్థం అవుతుంది అని ఆవేదన వ్యకం చేసారు. కార్మికులు అందరూ ఐక్యంగా మే 20 న జరిగిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సంఘటిత,అసంఘటిత,రాష్ట్ర వ్యాప్త రంగా కార్మికులను కోరారు.ఈ కార్యక్రమం లో కుమార్, గణేష్, సత్యనారాయణ రెడ్డి,బాబురావు, రహీమ్, వినేష్ గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సీ వర్గీకరణకు కృషిచేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు కృతజ్ఞతలు

## తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శీలారపు దామోదర రాజనర్సింహ ఖమ్మం నియోజకవర్గలో మెడికల్ కళాశాల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో హెలిప్యాడ్ వద్ద తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ తెలంగాణ మాదిగ బోకియో అందించి స్వాగతం పలికారు ఖమ్మం నియోజకవర్గం లో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల శంకుస్థాపనకు విచ్చేసిన శంకుస్థాపన చేసిన దామోదర్ రాజనరసింహ తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు మర్యాదపూర్వకంగా కలిసి న మాదిగ అనుబంధ సంఘాల డక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డేవిడ్ రాజ్ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయా ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు మాదిగ మైనారిటీ సంఘం నాయకులు ఇంతియాజ్ దండోరా నాయకులు వెంకయ్య వంశీ గురవయ్య వెంకన్న సురేష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# వీరన్నపేట దేవాలయ నిర్మాణానికి 20 బస్తాల సిమెంట్ విరాళంగా అందజేసిన బీజేపీ మండల అధ్యక్షుడు ఎదిర రాజు

వంగదాత: దేవాలయాల నిర్మాణం ప్రజలఆధ్యాత్మిక కేంద్రాపునాది

కొందుర్గు, మే 08 (మన సాక్షి గొంతుక):

జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలోని వీరన్నపేట గ్రామంలో నిర్మించబడుతున్న నూతన దేవాలయానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఎదిర రాజు సత్ప్రయోజనంతో 20 బస్తాల సిమెంటును విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వారు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దాత ఎదిర రాజు మాట్లాడుతూ“దేవాలయాల నిర్మాణం ప్రజల ఆధ్యాత్మికతకు అద్దంపట్టే విధంగా ఉంటుంది. ఇది భక్తుల భద్రతా కేంద్రం, గ్రామ సమైక్యతకు చిహ్నం. నేను నా వంతు సహాయంగా 20 బస్తాల సిమెంట్ అందించాను. భవిష్యత్తులో అవసరం అయితే మరింత సహకరించడానికి సిద్ధంగా ఉన్నాను,” అని తెలిపారు.గ్రామస్తులు దేవాలయ నిర్మాణానికి విరాళంగా ముందుకు వచ్చిన ఎదిర రాజుకు కృతజ్ఞతలు తెలుపుతూ, మరిన్ని ధార్మిక కార్యక్రమాల్లో ఆయన నాయకత్వాన్ని ఆశించుకుంటున్నామని అన్నారు.



## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.


మండలంలో ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ తనిఖీ చేశారు గురువారం మండలంలోని కొప్పోలు గుర్రంపోడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి మాట్లాడారు వానకాలం సంబంధించి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు రైతులు లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని రసీదులు భద్రపరచుకోవాలని సూచించారు ప్రస్తుతం మండలంలో 4 75 మెట్రిక్ తన్నుల యూరియా 147 మెట్రిక్ టన్నుల డిఏపి 43 మెట్రిక్ టన్నుల ఫాటోస్ 37 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు 45 మెట్రిక్ టన్నుల సింగిల్ సూపర్ పాస్ఫెట్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు జిల్లా వ్యవసాయ అధికారి వెంట మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి ఏఈవోలు ఉన్నారు



## నల్ల బ్యాడ్జీలతో విలేకరుల నిరసన...

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట//

సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై పోలీసుల దాడులను నిరసిస్తూ మండల పాత్రికేయులు గురువారం నర్మెట చౌరస్తా అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసనను వ్యక్తం చేశారు సమాజానికి నాలుగు స్తంభాలలో ఒకటైన పాత్రికా స్వేచ్ఛను అప్రజాస్వామికంగా అణిచివేయడం దాడులకు పూనుకోవడం సరికాదని పాత్రికులు ఈ సందర్భంగా వాక్యానించారు ఈ నిరసనలో గంగరాజు వెంకటరమణారావు చీర్ర వెంకటరెడ్డి, గుర్రాల దయాకర్ రెడ్డి ఎండి జహీరుద్దీన్ ప్రజ్ఞాపురం సత్యనారాయణ కొంపెల్లి భాస్కర్, చౌడవరపు సిద్దు, బొడిగే వినోద్ కుమార్, రాయరపు శేఖర్, మాలోత్ బీమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వధించిన మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ,చండూరు మున్సిపాలిటీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య): మునుగోడు నియోజకవర్గం

చండూరు మండల పరిధిలోని తాస్కానిగూడెం గ్రామానికి చెందిన వాస్తవ్యులు బుర్ర పరమేష్ యాదవ్ – అమృతమ్మ కుమార్తె చి,,రజిత – ఆంజనేయులు యాదవ్ గారి వివాహ వేడుక చండూరులో బి ఆర్ సి ఫంక్షన్ హాల్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన లిమునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యేకుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ,చండూరు మండల మాజీ ఎంపీపీ మున్సిపాలిటీ చైర్మన్ తోకల చంద్రకళ ,వెంకన్న ఈ కార్యక్రమంలో తాస్కానిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు హరినాథ్ రావు బిఆర్ఎస్ పార్టీ మర్రిగూడ మండల అధ్యక్షులు శంకర్,దోనిపాముల గ్రామ మాజీ అధ్యక్షులు నరేష్, అబ్బనబోయిన వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## తమిళనాడుపర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్న

సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణకు శంషాబాద్ విమానాశ్రయంలో ఘనస్వాగతం శంషాబాద్, మే 8 (ప్రజా గొంతుక):

సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ తమిళనాడు పర్యటన ముగించుకొని ఈరోజు హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. ఆయన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోకి చేరుకున్న వెంటనే పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు పానుగంటి పర్వతాలు, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, వారిని పుష్పగుచ్చాలతో సత్కరించారు. విమానాశ్రయంలో పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడా ఆయనను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కె. నారాయణ మాట్లాడుతూ, "తమిళనాడు పర్యటనలో పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. మళ్లీ తెలంగాణకు వచ్చి పార్టీ కార్యకర్తలతో కలుసుకోవడం ఆనందంగా ఉంది," అని పేర్కొన్నారు.



## నిరుపేద యువతి పెళ్లికి ఆర్థిక సహాయం

ప్రజాగొంతుక: మే 01 :కోటపల్లి

కోటపల్లి మండలంలోని, సిర్స గ్రామానికి చెందిన బొల్లె పార్వతి, భర్త కీశే బొల్లె పోచయ్య వాళ్ళది ఆర్థికంగా పేద కుటుంబ కావడంతో కూలి నాలి చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఇటీవల వీరి కూతురు బొల్లె గంగక్క కు వివాహం నిశ్చయం కాగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వీరి దీనస్థితిని చూసి చలించిన గ్రామ బీజేపి పార్టీ అధ్యక్షురాలు పెద్దింటి స్వప్న-పున్నం చంద్, 5 వేల రూపాయలు బీజేపి పార్టీ తరుపున ఆర్థిక సహాయం చేసి తన గొప్ప మనసు చాటుకొని ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బీజేపి బూత్ అధ్యక్షుడు రాతిపెల్లి గణేష్, జనరల్ సెక్రటరీ జనగామ రామయ్య, కార్యకర్తలు కీర్తి పున్నం చంద్, అరె మహేష్, అరె సత్తయ్య, జనగామ చంద్రయ్య, కావిరి బూమయ్య పాల్గొన్నారు.



## అత్యుత్తమ ఫలితాలు సాధించిన జడ్పీహెచ్ఎస్ తంగడపల్లి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

జడ్పీహెచ్ఎస్ తంగడపల్లి పాఠశాలలో మార్చిలో జరిగిన ఎస్ఎస్సి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల విద్యార్థులు సిలివేరు మేఘన 542,పూజ 523,మారగోని పూజ 503,బొల్లమోని పూజిత 51,ఎండి హమేరా 51, మరియు 450 నుండి 500 మార్కుల వరకు 26 మంది సాధించారు. వీరిని ప్రధానోపాధ్యాయులు భార్గవి సీనియర్ ఉపాధ్యాయులు డి వెంకటేశ్వరరావు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే నరసింహ, కే సరళ,పి మంగ,కే మహేశ్వరి, ఏ లింగయ్య,డి ప్రతిమ,డి యాదయ్య,జి శ్రీనివాసులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## తల్లాడ పర్యటన రానున్న కేటీఆర్

ప్రజా గొంతుక /బంజారాహిల్స్ /మే / 8

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు శుక్రవారం (9వతేదీ) ఖమ్మం జిల్లా తల్లాడ పర్యటనకు రానున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు పిలుపునిచ్చారు. తల్లాడ మాజీ ఏంపీపీ,దివంగత డీసీఏంఏస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు గాను హెలికాప్టర్ ద్వారా తల్లాడ మండలం అంజనాపురంకు ఉదయం 9 గంటలకు చేరుకుంటారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ రాక సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి అపూర్వ స్వాగతం చెప్పాల్సిందిగా ఎంపీ రవిచంద్ర అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అంజనాపురం నుంచి కొత్త మిట్టపల్లి వరకు జరిగే ఊరేగింపు, విగ్రహావిష్కరణ,ఆ తర్వాత సభలో వేలాది సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాల్సిందిగా గులాబీ సైనికులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.



## లైసెన్స్,సర్వేయర్లశిక్షణకు దరఖాస్తులఆహ్వానం

జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి,మే08,జోగులాంబ గద్వాల జిల్లా.

లైసెన్సుసర్వేయర్,శిక్షణకుఅర్హతకలిగినఅభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడంజరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి,అర్హతగలఅభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారాలైసెన్స్,సర్వేశిక్షణ కార్యక్రమానికి మే, 17.2025వరకుదరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులుఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం (అరవై)శాతంమార్కులతోఉత్తీర్ణులైఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతరసమానమైన



విద్యాఅర్హతకలిగిఉండాలనీ,శిక్షణఫీజుఓసిఅభ్యర్థులకురూ. 10,000/- లు,బీసీ అభ్యర్థులకు రూ 5,000/- లు, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/-ల చొప్పున చెల్లించాల్సిఉంటుంద నీజిల్లాకలెక్టర్,తెలిపారుఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం(50)పనిదినాలలో తెలంగాణఅకాడమీ ల్యాండ్,ఇన్ఫర్మేషన్,అండ్,మేనేజ్మెంట్,ఆధ్వర్యంలోశిక్షణఇవ్వబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమేదరఖాస్తుచేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాలకు9849081489,732634404,9441947339ఫోన్,నెంబర్లకుసంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్న

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

శుక్రవారం రొజున మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. చౌటుప్పల్ పట్టణంలో కస్తూరిబా బాలికల పాఠశాల నూతన భవన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో



పాల్గొంటారు. నారాయణపూర్ మండల కేంద్రంలో ఎస్డిఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. నారాయణపూర్ మండల కేంద్రంలో 30 లక్షల వ్యయంతో చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. నాంపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్ర స్వామి స్థిర ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. నాంపల్లి మండలం పసునూరు గ్రామంలో ఇటీవల మాతృవియోగం చెందిన తాజా మాజీ జెడ్పిటిసి ఏవి రెడ్డి ని పరామర్శిస్తారు.

# రజక సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలికి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్



సూర్యాపేట జిల్లా రజక సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నూతనంగా నియమితులైన గూడెపు దీప కు హుజూర్నగర్ నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని బీసీ భవన్లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ, పట్టణ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు, బొడ్డు గోవింద్ గార్లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన జనాభా ప్రాతిపదికన నేటికి బీసీలకు సరైన అవకాశాలు రాక అనేక ఇబ్బందులు గురవుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని, పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలని అప్పుడే బీసీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుతారని అన్నారు. కులగణన చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహా చారి, ఓరుగంటి మధు శెట్టి శ్రీనివాస్, క్రాంతి, గూడెపు బాలు, కర్నే కృష్ణ, పారేపల్లి నరసింహారావు, తంగేళ్లపల్లి చారి, కాల్వ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కథల్లయ్య

హైదరాబాద్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం.
మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన ఫౌండేషన్ సభ్యుడు కథల్లయ్య. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



ఉస్మానియా హాస్పటల్ లో అడ్మిట్ అయిన భగవంతుకు సకాలంలో రక్తదానం చేశామని యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలానికి చెందిన శ్రీను హైదరాబాద్ ఉస్మానియా హాస్పటల్ లో అడ్మిట్ అయ్యాడు. రక్త హీనత కారణంగా డాక్టర్స్ వెంటనే అతనికి అరుదుగా దొరికే ఎబి పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలి అనడంతో హైదరాబాద్ నగరంలో దొరకకపోవడంతో ఆందోళనలో పడ్డ కుటుంబ హైదరాబాధ్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కుర్మయ్య కు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి ఏబి పాజిటివ్ రక్త ధాత కథల్లయ్య కు చెప్పడంతో మానవత్వంతో స్పందించిన కథల్లయ్య రక్తదానం చేసి భగవంతు ప్రాణాలకు అండగా నిలబడటం జరిగింది. కొన్ని నిమిషంలోనే బ్లడ్ అరెంజ్ చేయడం. కుటుంబ సభ్యులు కథల్లయ్య కు, కుర్మయ్యకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మయ్య,కథల్లయ్య,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మలమహానాడు అధ్యక్షుడిగాజువ్వినరసింహ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండల మాల మహానాడు అధ్యక్షుడిగా జువ్వి నరసింహ ఎన్నికయ్యారు. గురువారం చౌటుప్పల పట్టణ కేంద్రంలోని షాదిఖానలో చౌటుప్పల్ మండల మాల మహానాడు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన జువ్వి నరసింహ, ఉపాధ్యక్షుడిగా జువ్వి రఘుపతి, సరిపెల్లి యాదయ్య, ప్రధాన కార్యదర్శి సంగం నరసింహ,సహాయ కార్యదర్శులుగా కట్ట రత్నయ్య, దౌడీ యాదగిరి, జువ్వి శివ, చేపూరి వెంకటేశం, బుట్టి రాము, అనిమల్ల యాదయ్య సాంస్కృతిక కార్యదర్శిగా యనమల సంజీవ, ప్రచార కార్యదర్శిగా సాతిరి మధు, కోశాధికారిగా మండారి మార్కు, మరో పదిమంది మండల కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జువ్వి నరసింహ మాట్లాడుతూ చౌటుప్పల మండలంలో మాలలను చైతన్యం చేసి మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన మలమానాడు కమిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నరసింహ ఎన్నిక పట్ల పలువురు మలమాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# తిరందాసుధనుంజయకుఘనసన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారతీయ చలనచిత్ర ప్రముఖ దర్శకుడు కీర్తిశేషులు దాదాసాహెబ్ , ఫాల్కె మెమోరియల్ అవార్డు అందుకున్న చౌటుప్పల్ పుర ప్రముఖుడు నల్గొండ జిల్లా కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీ చిరందాస్ ధనుంజయ ను అవార్డు అందుకున్న సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది బాల్యం వెంకటాచలం, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ధర్మకర్త గుర్రం వెంకటేశం పాల్గొన్నారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ధనంజయ మాట్లాడుతూ తెలంగాణ బాపు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వారు జీవిత కాలంలో బడుగు బలహీన వర్గాలకు మరియు మన ప్రాంత ప్రజలకు చేసిన సేవలు అదేవిధంగా తెలంగాణ మొదటి నుండి ఉద్యమానికి జీవం పోసిన కొండ లక్ష్మణ్ జీవితానికి సంబంధించిన డాక్యుమెంటరీ చిత్రం నిర్మించినందుకు నా యొక్క జన్మ ధన్యమైందని తెలియజేశారు త్వరలో పోచంపల్లి డిజైన్ల విషయంలో నైపుణ్యతను కలిగి ఆర్థికంగా లేక ఎంతోమంది నేత కార్మికులు మరుగున పడుతున్నారు డాక్యుమెంటరీ చిత్రానికి ప్రయత్నం చేస్తున్నాం అని తెలియజేశారు



## వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అడక్ కమిటీ సభ్యులు ,వీరమల్ల అశోక్ గౌడ్ కూతురి వివాహ కార్యక్రమం లో మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య అడక్ కమిటీ సభ్యులు వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు, వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి షరీఫ్ ,రామ్ రెడ్డి ,దోమల వెంకన్న, సుబ్బారావు గడ్డం కృష్ణయ్య, ఎండి పాషా, కోలాన్ వేణుగోపాల్ రెడ్డి, లింగయ్య ,తడక కోటేష్, భగవంతు, అడ్డవయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం లోని చిన్న కొండూరు గ్రామంలోని రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సుజాత డాక్టర్ వాణిశ్రీ వ్యవసాయ%శీ%లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతుల మరియు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం ఎరువులు పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరిచుకోవటం సాగునీటిని ఆదా చేసే మార్గాలను మరియు పంట మార్పిడి చెట్లను పెంచుట వరి,పత్తి పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి, మేలైన విత్తన వంగడాల గురించి పూర్తి సమాచారం వివరించడం జరిగింది. చౌటుప్పల్ ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ సీజనకు ముందే మహోత్తరమైన మంచి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా మంచి పరిణామం, శాస్త్రవేత్తలే రైతుల దగ్గరికి వచ్చి చేసే ఇటువంటి ప్రోగ్రాం రైతులకు బాగా ఉపయోగపడుతుంది. గతంలో తంగేడు,జిల్లేడు ఆకులను వేసి కలియదున్ని భూసారాన్ని కాపాడుకునేవారు. ఇప్పటి పరిస్థితులుకు అనుగుణంగా జీలుగా జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులని ముందే కలియదున్ని భూసారాన్ని కాపాడాలి అని సూచించారు. అలాగే ఆయిల్ ఫామ్ సబ్సిడీని ఉపయోగించుకోవాలని సూచించడం జరిగింది. కలుపు మందులకు బదులుగా కలుపుతీస్తేనే రైతులకు బాగా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ క్లస్టర్ పరిధిలో ఏఈవోలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు కాబట్టి వారి యొక్క సలహాలను సూచనలను పొందాలన్నారు. హెచ్ ఓ కవిత ఆయిల్ పామ్ సబ్సిడీ గురించి వివరించడం జరిగింది. ఏఎంసి డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, సంజీవరెడ్డి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు, బక్క శ్రీనాధ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ మరియురవాణా శాఖ మంత్రి వర్యుల పొన్నం ప్రభాకర్ గారిజన్మదిన వేడుకలను జమ్మికుంట లో ఘనంగా జరిపారు

ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్



జమ్మికుంట మండలం అయ్యప్ప స్వామి దేవాలయంలో తెలం%బ౧%గాణ రాష్ట్ర బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు రానున్న కాలంలో ఉన్నత పదవులలో ఆయన అధిరోహించాలని కోరుకుంటూ వారి పేరున ప్రత్యేక అర్చనలు పూజలు జరిపించి వారి కార్యాలయంలో శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు జిల్లా కార్యదర్శి గూడెపు సారంగపాణి గారి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారపు మహేష్, మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కోరపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి గార్లు మరియు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి నల్లగండ్లలో ఆయుర్వేదిక్ ఆసుపత్రి ప్రారంభించిన రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా



శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 08 (ప్రజాగొంతుక) : ఆయుర్వేదం మన సంప్రదాయ చికిత్స, మందుల ద్వారా ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా అన్నారు. నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందు ఆయుర్వేద ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాస్పిటల్ వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ప్రాచీన వైద్య చికిత్సలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద హాస్పిటల్ ను అందరికీ అందుబాటులో ఉండేలా నల్లగండ్లలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఆయుర్వేదం చికిత్స ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు. ఎంతోకాలంగా ఆయుర్వేద చికిత్స విధానాలను అనుసరిస్తున్నానని, తద్వారా 35 ఏళ్ల పాటు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వానికి సేవలందించానన్నారు. మానసిక, శారీరక రుగ్మతలతో పాటు దీర్ఘకాలిక రోగాలకు సైతం మెరుగైన వైద్య చికిత్సలో ఆయుర్వేదంలో అందుబాటులో ఉన్నాయని వైద్యులు ప్రదీప్ నోరి అన్నారు. ఈ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ పవన్ మల్లాడి, కార్యక్రమంలో డాక్టర్ వంశీధర్ అల్లం, డాక్టర్ సుష్మ తదితరులు పాల్గొన్నారు.



# జోనల్ కమీషనర్ ను కలిసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 08 (ప్రజాగొంతుక) :

శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన హేమంత్ భోర్కడే ని గురువారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది. గచ్చిబౌలి డివిజన్ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అసంపూర్ణంగా ఉన్న పనులను తక్షణమే పునఃప్రారంభించి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించాలని కమిషనర్ ని కోరారు. ముఖ్యంగా చెరువుల అభివృద్ధి, పార్కుల నిర్వహణ, రోడ్ల మరమ్మతులు వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు మెరుగుపరచడంలో సమన్వయంతో పనిచేయాలని కోరుతూ, అభివృద్ధి పట్ల సంకల్పంతో ముందుకెళ్లే దిశగా కమిషనర్ తో పరస్పర సహకారం కొనసాగించాలని పేర్కొన్నారు.



# కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో మంత్రి పొన్నం ప్రభాకర్ బర్త్ డే వేడుకలు.

ప్రజా గొంతుగా న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్

తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో ఇల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య, భూక్యా రజనీష్ ఆర్ దేవేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం కల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లా వాసి కావడం మన అదృష్టమని, ఆయన భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆశిస్తున్నామని, అదేవిదంగా ఆయన నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, కార్యదర్శి ఎస్ శ్రీధర్ రావు, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ బాధ్యులు కొత్తకొండ శంకర్, సృజన్ కుమార్, శ్రీరాముల కిషన్, పెంచల లక్ష్మణ్ రావు ,బద్దం నర్సింహారెడ్డి, కొత్త ప్రకాశ్, కూర శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, టి. రఘువీర్, మంచికట్ల రాజేశం, కొత్త నరసింహారెడ్డి, వి . కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన రైస్ మిల్ ను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

గండీడ్ మే 8 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రైస్ మిల్లును స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగదారులకు,రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. అనంతరం రైస్ మిల్ యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వెన్నచెడ్ మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, కొంరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, కప్లాపూర్ మాజీ ఎంపిటిసి ఆశన్న, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కోటీశ్వరుల్ని చేసే పోస్టాఫీస్ స్కీమ్..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




పోస్టాఫీస్ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ఒక సురక్షితమైన దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. నెలకు రూ. 8,000 లేదా గరిష్టంగా నెలకు రూ. 12,500 పెట్టుబడితో 15, 20, 25 సంవత్సరాలలో వచ్చే రాబడి గురించి తెలుసుకుందాం. గరిష్ట పెట్టుబడితో రూ. కోటికిపైగా ఫండ్ సృష్టించొచ్చా.. ఎన్నేళ్లు పడుతుంది.. ఇలా పూర్తి వివరాల్ని తెలుసుకుందాం. ఇక్కడ పన్ను ప్రయోజనాలు కూడా ఉన్నాయి.ఆశించే వారికి పోస్టాఫీసు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఒక చక్కటి ఎంపిక. ఈ ప్రభుత్వ పథకంలో మీరు మీ ఆర్థిక సామర్థ్యం మేరకు పెట్టుబడి పెట్టొచ్చు. పాత పన్ను విధానంలో ఇక్కడ.. సెక్షన్ 80%జ% కింద పన్ను మినహాయింపు పొందవచ్చు. దేశంలో ఒక వ్యక్తి ఒకే పిపీఎఫ్ ఖాతాను తెరవడానికి అవకాశం ఉంటుంది.ఇది మీ పెట్టుబడికి హామీతో కూడిన రాబడిని అందిస్తుంది. ఇంకా పన్ను ప్రయోజనాలను కలిగి ఉంటుంది. ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందినవారు లేదా పెన్షనర్లు ఎవరైనా ఈ ఖాతాను తెరవవచ్చు. ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 500 నుంచి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టొచ్చు. పీపీఎఫ్ ఖాతా మెచ్యూరిటీ కాలం 15 ఆర్థిక సంవత్సరాలు. మెచ్యూరిటీ తర్వాత మీరు డబ్బు తీసుకోవచ్చు, ఖాతాను ఐదేళ్ల చొప్పున పొడిగించవచ్చు. అలాగే ఉంచవచ్చు. ఖాతా తెరిచిన ఐదు సంవత్సరాల తర్వాత సంవత్సరానికి ఒకసారి విత్‌డ్రా చేసుకునే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం పీపీఎఫ్‌పై వార్షిక వడ్డీ రేటు7.1 శాతంగా ఉంటుంది.ఇప్పుడు, నెలకు రూ. 8,000 అలాగే గరిష్టంగా నెలకు రూ. 12,500 పెట్టుబడితో 15, 20, 25 సంవత్సరాలలో ఎంత రాబడి పొందవచ్చో చూద్దాం. ఇక్కడ పెట్టుబడిని ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి పెట్టొచ్చు. లేదా ఇన్‌స్టాల్‌మెంట్ల రూపంలో కట్టొచ్చు.15 సంవత్సరాల తర్వాత: మీ మొత్తం పెట్టుబడి రూ. 14,40,000 అవుతుంది. అంచనా వేసిన వడ్డీ రూ. 11,63,654. మెచ్యూరిటీ మొత్తం రూ. 26,03,654.20 సంవత్సరాల తర్వాత: మీ మొత్తం పెట్టుబడి రూ. 19,20,000 అవుతుంది. అంచనా వేసిన వడ్డీ రూ. 23,41,304బీ మెచ్యూరిటీ మొత్తం రూ. 42,61,304.25 సంవత్సరాల తర్వాత: మీ మొత్తం పెట్టుబడి రూ. 24,00,000 అవుతుంది. అంచనా వేసిన వడ్డీ రూ. 41,97,130బీ మెచ్యూరిటీ మొత్తం రూ.65,97,130.బిజినకోటీశ్వరుల్ని చేసే పోస్టాఫీస్ స్కీమ్.. నెలకు ఎంత ఇన్వెస్ట్ చేస్తే.. ఎన్నేళ్లు పడుతుంది?పోస్టాఫీస్ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ఒక సురక్షితమైన దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. నెలకు రూ. 8,000 లేదా గరిష్టంగా నెలకు రూ. 12,500 పెట్టుబడితో 15, 20, 25 సంవత్సరాలలో వచ్చే రాబడి గురించి తెలుసుకుందాం. గరిష్ట పెట్టుబడితో రూ. కోటికిపైగా ఫండ్ సృష్టించొచ్చా.. ఎన్నేళ్లు పడుతుంది.. ఇలా పూర్తి వివరాల్ని తెలుసుకుందాం. ఇక్కడ పన్ను ప్రయోజనాలు కూడా ఉన్నాయి.సురక్షితమైన పెట్టుబడితో పాటు పన్ను ప్రయోజనాలను ఆశించే వారికి పోస్టాఫీసు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఒక చక్కటి ఎంపిక. ఈ ప్రభుత్వ పథకంలో మీరు మీ ఆర్థిక సామర్థ్యం మేరకు పెట్టుబడి పెట్టొచ్చు. పాత పన్ను విధానంలో ఇక్కడ.. సెక్షన్ 80%జ% కింద పన్ను మినహాయింపు పొందవచ్చు. దేశంలో ఒక వ్యక్తి ఒకే పిపీఎఫ్ ఖాతాను తెరవడానికి అవకాశం ఉంటుంది.పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్.పీపీఎఫ్ పథకం..పీపీఎఫ్ అనేది ప్రభుత్వ మద్దతుతో నడిచే దీర్ఘకాలిక పొదుపు పథకం. ఇది మీ పెట్టుబడికి హామీతో కూడిన రాబడిని అందిస్తుంది. ఇంకా పన్ను ప్రయోజనాలను కలిగి ఉంటుంది. ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందినవారు లేదా పెన్షనర్లు ఎవరైనా ఈ ఖాతాను తెరవవచ్చు. ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 500 నుంచి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టొచ్చు. పీపీఎఫ్ ఖాతా మెచ్యూరిటీ కాలం 15 ఆర్థిక సంవత్సరాలు. మెచ్యూరిటీ తర్వాత మీరు డబ్బు తీసుకోవచ్చు, ఖాతాను ఐదేళ్ల చొప్పున పొడిగించవచ్చు. అలాగే ఉంచవచ్చు. ఖాతా తెరిచిన ఐదు సంవత్సరాల తర్వాత సంవత్సరానికి ఒకసారి విత్‌డ్రా చేసుకునే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం పీపీఎఫ్‌పై వార్షిక వడ్డీ రేటు 7.1 శాతంగా ఉంది.ఇప్పుడు, నెలకు రూ. 8,000 అలాగే గరిష్టంగా నెలకు రూ. 12,500 పెట్టుబడితో 15, 20, 25 సంవత్సరాలలో ఎంత రాబడి పొందవచ్చో చూద్దాం. ఇక్కడ పెట్టుబడిని ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి పెట్టొచ్చు. లేదా ఇన్‌స్టాల్‌మెంట్ల రూపంలో కట్టొచ్చు. నెలకు రూ. 8,000 పెట్టుబడితో (వార్షిక పెట్టుబడి రూ. 96,000)15 సంవత్సరాల తర్వాత: మీ మొత్తం పెట్టుబడి రూ. 14,40,000 అవుతుంది. అంచనా వేసిన వడ్డీ రూ. 11,63,654. మెచ్యూరిటీ మొత్తం రూ. 26,03,654.20 సంవత్సరాల తర్వాత: మీ మొత్తం పెట్టుబడి రూ. 19,20,000 అవుతుంది. అంచనా వేసిన వడ్డీ రూ. 23,41,304బీ మెచ్యూరిటీ మొత్తం రూ. 42,61,304.25 సంవత్సరాల తర్వాత: మీ మొత్తం పెట్టుబడి రూ. 24,00,000 అవుతుంది. అంచనా వేసిన వడ్డీ రూ. 41,97,130బీ మెచ్యూరిటీ మొత్తం రూ. 65,97,130.నెలకు రూ. 12,500 పెట్టుబడితో: (వార్షిక పెట్టుబడి రూ. 1,50,000 – గరిష్ట పరిమితి.15 సంవత్సరాల తర్వాత: మీ మొత్తం పెట్టుబడి రూ. 22,50,000 అవుతుంది. అంచనా వేసిన వడ్డీ రూ. 21,81,022బీ మెచ్యూరిటీ మొత్తం రూ. 44,31,022.20 సంవత్సరాల తర్వాత: మీ మొత్తం పెట్టుబడి రూ. 30,00,000 అవుతుంది. అంచనా వేసిన వడ్డీ రూ. 43,89,943బీ మెచ్యూరిటీ మొత్తం రూ. 73,89,943.25 సంవత్సరాల తర్వాత: మీ మొత్తం పెట్టుబడి రూ. 37,50,000 అవుతుంది. అంచనా వేసిన వడ్డీ రూ. 78,70,266బీ మెచ్యూరిటీ మొత్తం రూ. 1,16,20,266.పైన పేర్కొన్న వివరాల ప్రకారం,ఈపీఎఫ్ దీర్ఘకాలిక లక్ష్యాల కోసం ఒక సురక్షితమైనబీ లాభదాయకమైన పెట్టుబడి ఎంపిక అని స్పష్టమవుతోంది. మీ పెట్టుబడి సామర్థ్యాన్ని బట్టి నెలకు రూ. 8,000 లేదా గరిష్టంగా రూ. 12,500 వరకు పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మంచి రాబడిని పొందవచ్చు. ఇంకా ఇక్కడ నెలకు రూ. 2 వేలు, రూ. 3 వేలు, రూ. 5 వేలు ఇలా ఎంతైనా ఇన్వెస్ట్ చేయొచ్చు. ముఖ్యంగా గరిష్ట పరిమితిలో పెట్టుబడి పెడితే 25 సంవత్సరాలలో కోటి రూపాయలకు పైగా నిధిని సంపాదించే అవకాశం ఉంది. కాబట్టి, మీ భవిష్యత్తును ఆర్థికంగా భద్రపరచుకోవడానికి పీపీఎఫ్ ఒక మంచి మార్గం. ప్రభుత్వ మద్దతు ఉంటుంది కాబట్టి.. పెట్టుబడులు ఇక్కడ సురక్షితం అని గుర్తుంచుకోవాలి.

# భారత ఆర్మీ ,కి అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి స్పందిస్తూ, “భారత ఆర్మీ మరోసారి తమ శౌర్యాన్ని చాటింది. పాకిస్తాన్ గుండెల్లో వణుకు పుట్టించిన ఈ ఆపరేషన్ భారత రక్షణ వ్యవస్థ శక్తిని ప్రపంచానికి చూపించింది” అని అన్నారు.అలాగే ఈ చర్యకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న స్పష్టమైన మరియు ధైర్యవంతమైన నిర్ణయాలను ఆయన ప్రశంసించారు. “దేశ భద్రతపై రాజీ పడకుండా ముందుకు వెళ్లిన ప్రభుత్వం అభినందనీయమైన పనిని చేసింది” అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి పౌరుడూ దేశ ఐక్యతను ప్రదర్శించాల్సిన అవసరం ఉందని ఆయన హితవు పలికారు. ఇది మనం అంతర్యుద్ధాలు మరిచి, దేశం కోసం ఒకే గొంతుతో నిలవాల్సిన సమయం” అని అన్నారు.



# ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యునిపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ ప్రజా గొంతుక న్యూస్,(మే8) సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదరు డాక్టర్ ఈనెల ఒకటో తారీఖున ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయనని డిఎంహెచ్ఓ కు లెటర్ ఇచ్చాడని కానీ ఆ లెటర్ ను తుంగలో తొక్కి ఓ ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం ఓ పేషెంట్ ను తీసుకెళ్లగా నిబంధనలు విస్మరించి వైద్యం చేస్తున్నాడని తెలిపారు. ఇటీవల తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, ఐఎంఏ సభ్యులు, నకిలీ డాక్టర్లు, నకిలీ రేడియాలజిస్టులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కానీ నిబంధనలు పాటించకుండా వైద్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యాధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఎమ్మార్పీఎస్ నాయకులు అని అవమానపరిచేలా సంబోధించడం సముచితం కాదని విమర్శించారు. నిబంధనలు పాటించకుండా ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యాధికారులపై చర్యలు తీసుకోకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ నాయకులు సాయి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తులఅవినీతిలో న్యాయవాదుల పాత్ర...

అలంపూర్,బార్,అసోసియేషన్అధ్యక్షుడుసురేష్ కుమార్.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి,మే08జోగులాంబ గద్వాల జిల్లా.



న్యాయస్థానాలలోఅవినీతితారస్థాయికిపెరిగిందనటానికిఈమధ్యజరిగిన సంఘటన జస్టిస్ వర్మ ఇంట్లో దొరికిన నోట్ల కట్టలు రుజువు చేసాయి.భారతఅత్యున్నత న్యాయస్థానం జస్టిస్,వర్మఇంట్లోదొరికిన నోట్లకట్టలపైవిచారణ జరిపిఅవిఅతనిఅవినీతిని రుజువు చేసాయి. వెంటనే పదవి నుండి స్వచ్ఛందంగాతప్పుకోవాలని సూచించడం జరిగింది.న్యాయస్థానాలలోఅవినీతిపెరగటానికిన్యాయవాదుల పాత్ర ఎంతోకీలకంగాఉంటుందనీ, న్యాయవాదులు మొదట న్యాయశాఖలో పనిచేసేసిబ్బందిని,డబ్బుఆశచూపిఅవినీతిలోకిదింపుతారనీసురేష్ కుమార్అన్నారు.తర్వాత న్యాయమూర్తులను అదేన్యాయాధికారులనుఆరొంపిలోకిదింపుతారు.జస్టిస్,వర్మసంఘటనతోసుప్రీంన్యాయమూర్తుల ఆస్తులను వ్యక్త పరచాలనిసూచించడంతోకొంతమందిన్యాయాధికారులు వారివారి ఆస్తులను ప్రకటించడం జరిగింది.అంతటితో వారునిజాయితీగా,న్యాయవ్యవస్థపనిచేస్తుందనటానికిగ్యారెంటీఇవ్వలేకపోతున్నారనీ సురేష్ కుమార్అన్నారు.న్యాయవ్యవస్థలో అవినీతి మఱ్రిమఱ్రిఊడలమాదిరిగా పెరిగిపోయిందనీ ఆయనఅన్నారు.తెలంగాణ రాష్ట్రంఆవిర్భావం తర్వాతఉమ్మడిపాలమూరుజిల్లాలోనికొల్లాపూర్లోపనిచేస్తున్నన్యాయాధికారిగోవిందాలక్ష్మిని ఎల్ బీ నగర్ కోర్టులో పనిచేస్తున్నమరొకన్యాయమూర్తి పై వచ్చిన ఆరోపణలు రుజువు కావడంతో వారిద్దరిని పదివినుండితొలగించారు.న్యాయజిల్లాలఏర్పాటు తర్వాతజోగులాంబ గద్వాలలోభూనిర్వాసితులనష్టపరిహారంకేసులలో అక్కడి సిబ్బంది పై మొదట పోలీసులు కేసు నమోదు చేసారు తర్వాత ఆ కేసును సి బి ఐ కి బదిలీ చేసారు ఇంకావిచారణకొనసాగుతుందనీఆయనఅన్నారు న్యాయవాదులుగా ప్రాక్టీస్,లోఉన్నన్యాయవాదులఅక్రమసంపాదనలో న్యాయమూర్తులు బలి అవుతున్నార నీ ఆయన తన ఆవేదనను వ్యక్తంచేశారు.న్యాయమూర్తులతోపాటున్యాయవాదులఆస్తులవివరాలను ప్రతి (ఐదు) సంవత్సరాలుకు ఒక సారి ప్రకటించాలని బార్,కౌన్సిల్,నిబంధనలు పెడితేబాగుంటుంద నీఆయనఅభిప్రాయపడ్డారు. బార్ కౌన్సిల్ ప్రది ఐదు సంవత్సరాలకు ఒక సారి వారు ప్రాక్టీస్ చేస్తున్నామని సి ఓ ఫీ నీతీసుకోవాల్సిననిబంధనపెట్టింది.న్యాయవ్యవస్థలోఅవినీతిపైస్వీయ విచారణ,విజిలెన్స్,వ్యవస్థ ఉన్నప్పటికీ సరిగా పనిచేయక పోవడంతో న్యాయమూర్తులుఅవినీతిలోకొనసాగుతున్నారున్యాయవ్యవస్థలోనేమాత్రమేకాకుండాన్యాయవాదులుప్రతివ్యవస్థలోనిఅవినీతినిప్రశ్నించాలనిమరియుఅడ్డుకోవాలనిఅలంపూర్,బార్,అసోసియేషన్ అధ్యక్షుడు (2024-25)సురేష్,కుమార్ పత్రికప్రకటనలో పిలుపునిచ్చారు.



# లక్ష్మీనగరంలో బడిబాట కార్యక్రమం

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామంలో నూతనంగా ప్రారంభించబడిన ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థుల సంఖ్యను (ఎన్ రోల్మెంట్) పెంచడం కొరకు ఉపాధ్యాయుడు బొడ్డు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ యువత, పెద్దల సహకారంతో బడిబాటను ప్రారంభించడం జరిగింది. ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నకు ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఎంపీపీ ఎస్ లక్ష్మీనగరం పాఠశాల నందు చేరుటకు ఆసక్తి కనబరచడం సంతోషంగా ఉన్నదని అన్నారు. ఆ విద్యార్థులకు ఉచిత విద్య,ఉచిత యూనిఫామ్,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ బుక్స్ ,రాగిజావ,రుచికరమైన మధ్యాహ్న భోజనం,క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఒత్తిడి లేని, సహజ సిద్ధమైన విద్యాబోధనలతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి మేము కృషి చేస్తామని తెలిపారు.కావున విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందించే పథకాలే కాకుండా ప్రభుత్వం అందించే విద్యను కూడా వారి పిల్లలకు అందించేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ బడిబాట కార్యక్రమంలో వీరేందర్, వెంకట్, అక్బర్, మస్తాన్,వీర్రాజు, తాతారావు,చింటు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనికులకు సెల్యూట్

మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి
ప్రజా గొంతుక( పాపన్నపేట మే 8)




భారత సైన్యం ప్రదర్శించిన సైనిక పాటవానికి ఒక భారతీయుడిగా గర్విస్తున్నాను ఉగ్రవాదం ఉన్మాదం ఏ రూపంలో ఉన్న ఏ దేశంలో ఉన్న ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప ఏమాత్రం కూడా లాభం చేకూర్చేది కాదు ఖచ్చితంగా ఉగ్రవాదం అంతం కావాల్సిందే ఈ విషయంలో ప్రపంచ శక్తులన్నీ కూడా ఏకమై ఉగ్రవాదాన్ని అంతమందిస్తేనే శాంతి సామరస్యాన్ని నెలకొల్తాయని ఈ సందర్భంగా తెలియజేస్తూ భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా ఈ దేశంలో ఉన్నటువంటి పౌరులు అందరం కూడా ఈ దేశ రక్షణలో మనమందరం కూడా కలిసికట్టుగా ఈ భారతదేశం యొక్క స్వాతంత్రాన్ని అదేవిధంగా శాంతిని కోరే విధంగా ప్రపంచ దేశాలకు చాటి చెప్పినటువంటి భారత సైనికులకు హాట్సాఫ్ తలదించి సాష్టాంగ నమస్కారం చేస్తున్నాను.





# ఉపాధి హామీ పథకంలో భాగంగా పాపన్నపేట పాచెరును సందర్శించిన ఏపీఓమైపాల్ రెడ్డి

ప్రజాగొంతుక(పాపన్నపేట మే 8)

మండల కేంద్రమైన పాపన్నపేటలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పాపన్నపేటలో గురువారం రోజున ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి వివిధ సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ తో జగదీశ్వర్ గౌడ్ సమావేశం

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 08 (ప్రజాగొంతుక) :



గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ తో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విద్యుత్ దీపాల నిర్వహణ కొత్త లైట్ ల ఏర్పాటు పై ముఖంగా హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మంజీరా పైప్ లైన్ రోడ్డు పనులపై మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ సమీక్ష నిర్వహించారు. పనులను వేగవంతం చేయడం, సకాలంలో పూర్తి చేయడం,వీధి దీపాల సమస్యలను పరిష్కరించడం వంటి కీలక అంశాలను కూడా సమావేశంలో ప్రస్తావించారు.గ్రేటర్ హైదరాబాద్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ స్టాండింగ్ కమిటీ దృష్టికి ఈ విషయాలను చర్చించాలని కూడా ప్రణాళిక వేస్తున్నట్లు ఆయన చెప్పారు. మా కాంగ్రెస్ కేడర్ మరియు బృందం కొనసాగుతున్న పనులను పర్యవేక్షిస్తూ, నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి పని చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిషేక్ గౌడ్, ఎలక్ట్రికల్ ఎస్సీ మమతా తదితరులు ఉన్నారు..

# స్వాతంత్ర సమరయోధురాలు ఉన్నం భారతమ్మ చిత్రపటానికి

## నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్


తిరుమలాయపాలెం మండల పరిధిలోని కేశ్వపురం గ్రామానికి చెందిన ఉన్నం భారతమ్మ ఇటీవల మృతి చెందగా వారి దశ దిన కర్మ సందర్భంగా భారతమ్మ. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు రాయల రాజా యడ్లపల్లి నవీన్ పద్మనాబుల సుధాకర్ పూసులూరి నరేందర్ బెల్లం శ్రీనివాస్ కొప్పుల అశోక్ ఉన్నం రాజశేఖర్ షేక్.కరీం.నల్లబెల్లి లింగన్న .సుదర్శన్ తాత రవీందర్ చామకూరు రాజు పరికపల్లి చంద్రశేఖర్ బోడ మంచ నాయక్ జక్కుల వీరన్న వీరెల్లి నవీన్ ఏట్కూరు వంశీ తదితరులు పాల్గొన్నారు



# తమ భూమిని తమకు దక్కేలా అధికారులు న్యాయం చేయాలి

దౌర్జన్య కారుల నుంచి తమకు రక్షణ కల్పించాలి విలేకరుల సమావేశంలో గట్టు సోమయ్య ఆవేదన
ప్రజా గొంతుక న్యూస్,(మే 8) సూర్యాపేట:

తమ భూమిని తమకు దక్కేలా అధికారులు న్యాయం చేసి, దౌర్జన్య కారుల నుంచి తమకు రక్షణ కల్పించాలని సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పు గూడెం గ్రామానికి చెందిన గట్టు సోమయ్య గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 376, 375, 373, వ్యవసాయ భూమి కి చెందిన సర్వే నెంబర్లలో తనకు 23 ఎకరాలు ఉందని అట్టి భూమిని సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన లకు 2022 సంవత్సరంలో తన భూమిని విక్రయించానని తెలిపారు. 376 సర్వే నెంబర్ లో తనకు మూడు ఎకరాల భూమి ఉండగా అర ఎకరం భూమి పట్టాఅయిందని, పట్టా కోసం అధికారులకు విన్నవించినా కానీ పట్టా కావాల్సిన రెండున్నర ఎకరాల భూమి పట్టా కాలేదని వాపోయారు. ఇటీవల మూడు ఎకరాలకు సంబంధించిన భూమిలో కడ్డీలు వేపిస్తే గతంలో తమ భూమిని కొనుగోలు చేసిన సూర్యాపేటకు చెందిన తమ భూమి లోకి వెళ్లడానికి దారి ఇవ్వాలని తమపై దౌర్జన్యం చేస్తూ ఇటీవల కడ్డీలు తొలగించారని తెలిపారు. భూమి పంచాయతీ పరిష్కారం కొరకు మధ్యవర్తులు 1,40,000 రూపాయలు తీసుకొని తనకు న్యాయం చేయకుండా వారికే వత్తాసు పలుకుతు ఇదే విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ, గతంలో పని చేసిన సూర్యాపేట డిఎస్పి జి,రవి కి, తుంగతుర్తి ఎస్ఐ కి ఫిర్యాదు చేశానని అయినా తనకు న్యాయం జరగలేదని చెప్పారు. తనకు న్యాయం జరగపోతే తన వ్యవసాయ భూమిలోని ఆత్మహత్య చేసుకుంటానని చెప్పాడు.జిల్లా అధికారులు స్పందించి తన భూమిని పట్టా చేపించి, కబ్జాలో ఉన్న తనపై దౌర్జన్యం చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.



# హైదరాబాద్ మెట్రో బుక్‌ఫెయిర్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 08 (ప్రజాగొంతుక) :**




మియాపూర్ లో ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హైదరాబాద్‌లోని మెట్రో బుక్ ఫెయిర్ పోస్టర్ ను వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సమాజంలో పుస్తకాల పట్ల అవగాహన పెంచాలని , ప్రస్తుతం సెల్‌ఫోన్‌లలో లీనమైపోయే సంస్కృతికి ప్రజలు అలవాటు పడిపోయారని, ఇటువంటి సందర్భంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ ముందుకు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా పుస్తక ప్రదర్శ కార్యక్రమాలను బ్రహ్మాండంగా నడిపిస్తుందని ఎమ్మెల్యే గాంధీ తెలియజేశారు. హైదరాబాద్‌లో జరిగే మెట్రో బుక్ ఫెయిర్‌ను పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుక్ ఫెయిర్‌లో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని %ూాజ% చైర్మన్ గాంధీ గారు తెలిపారు. అంతేకాకుండా, పుస్తకాల పట్ల అవగాహన అనేది ప్రతి ఒక్కరికి చాలా అవసరమని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. పుస్తక పఠనం అవసరాన్ని గుర్తించిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, 1956లోనే నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత యువతరం అంతా కూడా సెల్‌ఫోన్‌లలో లీనమైపోతున్నారని, పుస్తకాలను చదవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శేర్‌లింగంపల్లి నియోజకవర్గం అత్యధిక జనాభా, విద్యాసంస్థలు ఉన్నటువంటి ప్రదేశం. అంతేకాకుండా ఐటీ రంగం బాగా విస్తరించిన ప్రాంతం. అన్ని వర్గాల ప్రజలు ఉన్నటువంటి మియాపూర్‌లో బుక్ ఫెయిర్ పెట్టడం చాలా సంతోషకరంగా ఉంది” అని అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత పాలుపంచుకుని బుక్‌ఫెయిర్‌ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, మల్లయ్య, నరేష్ తెలంగాణ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్రమోహన్, ప్రైవేట్ విద్యాసంస్థల(ట్రెస్మ) రాష్ట్ర చైర్మన్ శివరాత్రి యాదగిరి, ఏఐఎఫ్‌డీవై నాయకులు వనం సుధాకర్, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ సిందూర్‌దేశ ఐక్యతకు నిదర్శనం -రవీందర్ యాదవ్

ఉగ్రస్థావరాలపై భారత్ దాడి శుభపరిణామం

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 08 (ప్రజాగొంతుక) :

ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఆనందంగా ఉందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. దశాబ్దాలుగా సహనం.. సహనం.. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారత్‌కు ఆపరేషన్ సింధూర్‌తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులకు, వారికి వెన్నంటి నిలబడ్డ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెన్నంటే మేము ఉంటామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. పెహల్గామ్ లో పాక్ చేసిన ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సిందూర్ తో గట్టి జవాబును ఇచ్చిందన్నారు. మరిన్ని ఉగ్రస్థావరాలను సైతం పాక్ లో లేకుండా భారత్ చేయాలని కేంద్రాన్ని కోరారు. పాకిస్థాన్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని ఆరోపించారు. పుల్వామా, ఉరి ఘటనలు మరిచిపోలేనివన్నారు. పర్యాటకులను టార్గెట్ చేసి పెహల్గామ్ లో ఉగ్రవాదులు దాడులు చేయడం జరిగిందన్నారు. పాక్ లోని ఉగ్రవాదులను ఏరిపారేయాలని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కేంద్రాన్ని కోరారు. ఆపరేషన్ సిందూర్ తో ఆగిపోవద్దన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన భద్రతను కొనసాగించాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశంలోనూ ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉన్నందున ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## తిరుమలలో డాక్టర్ రామ్ రాజ్ ప్రత్యేక దర్శనం



తిరుపతి, మే 8 (ప్రజా గొంతుక):శంషాబాద్‌కు చెందిన ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రి లిమ్స్ (%వా×మీా%) మేనేజింగ్ డైరెక్టర్, వ్యవస్థాపకుడు డాక్టర్ రామ్ రాజ్ తన పుట్టినరోజు సందర్భంగా గురువారం ఉదయం కుటుంబ సమేతంగా పవిత్ర తిరుమల శ్రీవారి ఆలయానికి చేరుకుని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దర్శనం చేసుకున్నారు. వారు ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్శనంలో పాల్గొని స్వామివారిని శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలతో కూడిన సమాజం కోసం ప్రార్థించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ, “దేశ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ వేంకటేశ్వర స్వామిని కోరాను. ప్రస్తుతం దేశంలో ఎదురవుతున్న సవాళ్లను ప్రభుత్వం ధైర్యంగా ఎదుర్కొంటోంది. ముఖ్యంగా సింధూర్ ఘటనా తర్వాత పాకిస్తాన్‌పై చేపట్టిన ప్రతికార చర్యలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ యుద్ధ విజయంలో ప్రధాని నరేంద్ర మోదీకి ప్రజల మద్దతుతో పాటు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు కూడా ఉంటాయని విశ్వసిస్తున్నాను” అని తెలిపారు. పుట్టినరోజును ధార్మికంగా, కుటుంబంతో కలిసి తీర్చిదిద్దుకోవడం తనకు ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. తిరుమలలో ఏర్పాట్లకు సంతోషం వ్యక్తం చేశారు. “సేవలో నిబద్ధతతో ఉన్న టీటీడీ సిబ్బంది అభినందనీయులు” అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ రాజ్ భార్య,కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు. తిరుమల ఆలయం వద్ద భక్తులు డాక్టర్ రామ్ రాజ్‌ను చూసి అభినందనలు తెలిపారు.



## ఎన్ని కుట్రలు చేసిన వచ్చే ఎన్నికల్లో గెలిచేది వైయస్సార్ పార్టీ...

ప్రజా గొంతుక డెస్క్ జనగామ జిల్లా బచ్చన్నపేట,జగనన్న పై ఓర్వలేక అనేక కుట్రలు చేస్తున్న పచ్చ పార్టీ నాయకులు వారిని దేవుడు ప్రజలు గమనిస్తున్నారుఅని రాబోయే రోజుల్లో ప్రజలు పచ్చ పార్టీకి బుద్ధి చెప్తారని, ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు ఎలక్షన్లు వచ్చిన వైయస్సార్ పార్టీ అధినేత జగన్ కుపట్టం కడుతారు అని ఆంధ్రప్రదేశ్ ప్రజలు కోరుకుంటున్నారుఅని విజయవాడలోని సాక్షిపై అనేక కుట్రలు పేపర్ కు సంకెళ్లు వేయాలని చూస్తున్నారు, ఇది పత్రిక స్వేచ్ఛకి సంకెళ్లు వేయాలని చూస్తున్నారని ఇలాంటి ఎన్ని ప్రయత్నాలు పనిచేసిన జగనన్నను ఎదుర్కొనే దమ్ము ధైర్యం పచ్చ పార్టీ టిడిపికి,లేదని విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయంలో ఈరోజు 101 కొబ్బరికాయలు కొట్టారు జగనన్నకు కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కనకదుర్గమ్మవారిని కోరారు.



## పహల్గామ్ మారణహోమానికి నిరసనగా హుజూరాబాద్‌లో భారీ ర్యాలీ

ప్రజాగొంతుక హుజూరాబాద్, మే 8: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో గత నెల 22న జరిగిన దారుణమైన ఉగ్రదాడికి నిరసనగా హుజూరాబాద్‌లో బుధవారం బేడ బుడగ జంగం జన సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు నేతృత్వంలో భారీ ర్యాలీ నిర్వహించారు సంఘ సభ్యులు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకుని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిరిపాటి వేణు మాట్లాడుతూ, పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన ఈ దుర్మార్గపు దాడిలో 26 మంది అమాయక భారతీయులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతులను కేవలం హిందువులు, ముస్లింలుగా చూడకుండా భారతీయులుగా గుర్తించి వారి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులకు భారత సైన్యం ధీటుగా బదులివ్వడాన్ని ఆయన ముక్తకంఠంతో స్వాగతించారు. భారత ఆర్మీ చేపట్టిన ‘ఆపరేషన్ సింధూర్’ విజయవంతంగా కొనసాగిందని, ఈ ఆపరేషన్‌లో పాకిస్తాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై మెరుపుదాడి చేసి సుమారు 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టడం అభినందనీయమని కొనియాడారు. భారత సైన్యానికి బేడ బుడగ జంగం జన సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ఉగ్రవాదుల ఆట కట్టించేందుకు భారత ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలను సంఘం పూర్తిగా సమర్థిస్తుందని సిరిపాటి వేణు స్పష్టంచేశారు. దేశసార్వభౌమత్వాన్ని, ప్రజల భద్రతను కాపాడేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య, భూతం అంజి, గంధం మధు, తూర్పాటి రమేష్, తూర్పాటి అనిల్, తూర్పాటి రజినీస్, మల్లయ్య, తూర్పాటి దుర్గయ్య, మోటం రమేష్, కడమంచి స్వామి, మోటం సాయిలు, తూర్పాటి ఉపేందర్, భూతం తిరుపతితో పాటు పెద్ద సంఖ్యలో సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి రాష్ట్ర సచివాలయంలోని వారి చాంబర్ లో శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర.






## కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలి.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది మే 8)కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధ్యక్షతన కలెక్టరేట్ లో నిర్వహించడం జరిగింది ఈ దిశ సమావేశానికి పార్లమెంటు సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎఫ్బి ఎం డైరెక్టర్ సురేష్ బాబు తో కలిసి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.విద్యా, వైద్యం, వ్యవసాయం పరిశ్రమలు, పౌరసరఫరాల, ప్లానింగ్, సంక్షేమ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,గ్రామీణ అభివృద్ధి, శాఖల అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలు క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా ఎం.పీ సమీక్షించారు.ముందుగా గత దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై అధికారులను ప్రశ్నలు సమాధానాలు రూపంలో అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ప్రతి పథకానికి సంబంధించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన పెంపొందించి పథకాలు అందేలా చూడాలన్నారు.విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టి , ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రత్యేక క్లినిక్ చేయడానికి క్లీనింగ్ యంత్రాన్ని ప్రయోగాత్మకంగా మన జిల్లాకు మంజూరు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టి పూర్తిచేసిన పనులకు గాను కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు కాలేదని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎంపీ దృష్టికి తీసుకురాగా ఉన్నతాధికారులతో సంప్రదించి సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ నిధుల నుండి మండలాల్లో ప్రతి మండలానికి 02 అంగన్వాడి సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సబ్ సెంటర్స్ 20 లక్షల వ్యయంతో నిర్మించి తలపెట్టిన టెండర్ దశలో ఉన్న వాటికి 20 లక్షల వ్యయం సరిపోవటం లేదని అదనపు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. మెదక్ మెడికల్ కాలేజీ కి ఫ్యాకల్టీ.. ఇన్ఫ్రాస్ట్రక్చర్, లప్రో స్కోపీ కావాలని ఈ సమావేశంలో మెడికల్ సూపరింటెంట్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు.నర్సాపూర్ గుమ్మడిదల 4 లైన్ల రోడ్ 2025.26 లో శాంక్షన్ అవుతుందని తెలిపారు.జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా పీఎం విశ్వకర్మ పథకం సమర్థవంతంగా అమలుతీరును అడిగి తెలుసుకున్నారు జిల్లా పంచాయతీ అధికారి ద్వారా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతోమోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలనిజిల్లా స్థాయి కమిటీ చర్చించి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 5,000 మంది పాపులేషన్ ఉన్న గ్రామపంచాయతీని గుర్తించి, ఆ గ్రామంలో ప్రతి ఇంటికి 10 వ తరగతి లో మంచి రిజల్ట్ వచ్చిందని,బాల్యవివాహాలను, డ్రాప్ అవుట్లను అరికట్టేందుకు పదవ తరగతి పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.